Andhra Jyothy Dt 31/05/16.



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న ఎన్వీఎస్ రెడ్డి, అంపశయ్య నవీన్ తదితరులు

# శేషేంద్ర నా అభిమాన రచయిత : ఎన్వీఎస్ రెడ్డి

చిక్కడపల్లి : శేషేంద్ర తన అభిమాన రచయితల్లో ఒకరని హైదరాబాద్ మెట్రోరైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. సృజన లోకం వరంగల్ ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో మహాకవి శేషేంద్ర 9వ వర్ధంతి సాహిత్య సదస్సు సుప్రసిద్ధ కథకులు అంపశయ్య నవీన్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా శేషేంద్ర రచించిన 'ఆధునిక మహాభారతం - కావ్యేతిహాసం, సొరాబు స్వతంత్ర పద్యకావ్యం' పుస్తకాలను ఎన్వీఎస్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను కాలేజీలో చదువుతున్న రోజుల్లో కవిత్వం రాసేవాడినని, ఉద్యోగరీత్యా ఢిల్లీకి వెళ్లాక తెలుగు సాహిత్యానికి కొంత దూరమయ్యానని తెలిపారు. అంపశయ్య నవీన్ మాట్లాడుతూ కవిత్వాన్ని సీరియస్‌గా తీసుకున్న కవి శేషేంద్ర అన్నారు. సమాజాన్ని నడిపించేది రాజకీయ నాయకులు కాదని, కవినే అసలైన దేశనాయకుడని శేషేంద్ర అనేవారన్నారు. కార్యక్రమంలో గానసభ అధ్యక్షుడు డాక్టర్ కళాదీక్షితులు, సుప్రసిద్ధ కవి, కథకులు ప్రొఫెసర్ రామా చంద్రమౌళి, విమర్శకులు డాక్టర్ అద్దంకి శ్రీనివాస్ పాల్గొన్నారు.